PRGI NO: TGTEL/26/A1984
VISION PRABHA

# విజన్ ప్రభ

తెలుగు దినపత్రిక

Cell N: 98661 88619

Published from : హైదరాబాద్. సూర్యాపేట. విజయవాడ.

గురువారం అక్టోబర్ 15, 2026 | ఎడిటర్ : తూనం వెంకటేశ్వర రావు | సంపుటి:1 సంచిక:200 | పేజీలు 4 | వెల-2

## విద్యుత్ అంతరాయాలపై
# సీఎం రేవంత్ ఆగ్రహం

**- ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితి మారడం లేదని మండిపాటు**

- బొగ్గు లింకేజీలున్నా విద్యుత్ ఉత్పత్తి ఎందుకు పెరగడం లేదని ప్రశ్న
- నిర్లక్ష్యం చేస్తే స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీ సస్పెన్షన్ తప్పదని హెచ్చరిక
- విద్యుత్ అంతరాయాలకు తక్షణమే కారణాలు తెలపాలని ఆదేశం
- సరఫరా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచన

**యూకే బృందంతో సీఎం భేటీ**

- తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలపై చర్చ
- వైద్యం, డిజిటల్ టెక్నాలజీ, ఏరోస్పేస్ రంగాల్లో సహకారంపై సమాలోచనలు
- డిసెంబర్ 7--9 తేదీల్లో జరిగే గ్లోబల్ సమ్మిట్‌కు ఆహ్వానం


2లో

**హైదరాబాద్:**
విద్యుత్ అంతరాయాలపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా పరిస్థితుల్లో మార్పు రావడం లేదని.. విద్యుత్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యుత్ కొరత ప్రమాదం ఉన్నప్పటికీ.. ఉత్పత్తి పెంచడం లేదని మండిపడ్డారు. నైనీ, మహానది నుంచి బొగ్గు లింకేజీలున్నా.. ఆశించిన స్థాయిలో విద్యుత్ ఉత్పత్తి ఎందుకు జరగడం లేదని ప్రశ్నించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఏ ఒక్కరినీ ఉపేక్షించేది లేదని.. స్పెషల్ సీఎస్, జెన్‌కో సీఎండీనీ సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. విద్యుత్ అంతరాయాలకు వెంటనే కారణాలు తెలపాలని ఆదేశించారు. సరఫరా సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**యూకే బృందంతో సీఎం భేటీ**
అంతకుముందు ముఖ్యమంత్రితో యూకే మేయర్ల బృందం భేటీ అయ్యింది. ఈ సందర్భంగా తెలంగాణలో యూకే పెట్టుబడులకు అవకాశాలపై చర్చించారు. యూకే- తెలంగాణ వాణిజ్య సంబంధాలను పటిష్ఠం చేసేలా.. వైద్యం, డిజిటల్ టెక్నాలజీ, రక్షణ, ఏరోస్పేస్, టెక్స్‌టైల్స్, పరిశోధన, తయారీ రంగాల్లో పరస్పర సహకారంపై చర్చించారు. ఈ సందర్భంగా యూకే ఇండియా బిజినెస్ కౌన్సిల్ "యూకే- ఇండియా సీఈటీఏ అండ్ రీజినల్ సినర్జీస్" నివేదికను సీఎం ఆవిష్కరించారు. రాష్ట్ర ఉత్పాదక రంగ సామర్థ్యాన్ని, వృద్ధి అవకాశాలను సీఎం వివరించారు. తెలంగాణలో నైపుణ్యం కలిగిన ప్రతిభావంతుల లభ్యత, వ్యాపార అనుకూల వాతావరణం ఉందని చెప్పారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ నది పునరుజ్జీవనం కోసం రూపొందించిన ప్రణాళికలను వివరించారు. డిసెంబర్ 7-9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026'లో పాల్గొనాల్సిందిగా ఆహ్వానించారు. మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీజేపీకి రాహుల్ మద్దతు.. దీప్కే ధన్యవాదాలు

- సీజేపీ నేతలకు రాహుల్ గాంధీ సంఘీభావం
- సౌరవ్ దాస్, అశుతోష్ రంకాల అరెస్టుపై అభ్యంతరం
- శాంతియుత నిరసనకారులను అరెస్టు చేయడం దుర్మార్గమని వ్యాఖ్య
- జాతీయ జెండాతో నిరసన తెలపడం నేరం కాదన్న రాహుల్
- రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం అందరి బాధ్యత
- రాహుల్ మద్దతుకు సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ధన్యవాదాలు
- జంతర్‌మంతర్‌ను తిరిగి నిరసన వేదికగా సాధించుకుంటామని వెల్లడి


2లో..

# ప్రశ్నించే గొంతులను అణచడం ప్రమాదకరం

- జెన్‌జీ యువత పోరాటానికి సంపూర్ణ మద్దతు
- సీజేపీ నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం
- సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాపై కేసులు అన్యాయం
- జాతీయ జెండాలు ప్రదర్శిస్తే ఐదు రోజుల కస్టడీనా?
- యువతను జైలుకు పంపడం మరో ఎమర్జెన్సీని తలపిస్తోంది
- ప్రజాస్వామ్యానికి అసమ్మతే పునాది
- నిరసన తెలిపే హక్కును కాపాడాలి
- యువత గొంతు నొక్కడం దేశ భవిష్యత్తుకు ప్రమాదకరం



**హైదరాబాద్:**
దేశ భవిష్యత్తు కోసం జెన్‌జీ యువత పోరాడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. వ్యవస్థను ప్రక్షాళన చేయాలనుకునే యువతను జైలులో పెట్టడం అ భద్రతాభావానికి నిదర్శనమని తెలిపారు. సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాపై ట్రెస్‌పాసింగ్ కేసులు పెట్టడం అన్యాయం జంతర్ మంతర్ వద్ద జాతీయ జెండాలు ప్రదర్శించినందుకు ఐదు రోజుల జ్యుడీషియల్ కస్టడీనా? అని ప్రశ్నించారు. సీజేపీ నేతలకు ఐదు రోజుల కస్టడీ విధించడంపై ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను జైలుకు పంపడం దేశంలో మరో ఎమర్జెన్సీని తలపిస్తోందని నిరసనలు, ఉద్యమాల ద్వారానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. ప్రజాస్వామ్యానికి అసమ్మతే పునాది.. నిరసన తెలిపే హక్కును కాపాడాలని పేర్కొన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం దేశ భవిష్యత్తు కోసం యువత చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎక్స్ వేదికగా పేర్కొన్నారు.



## షాకింగ్ వీడియోపై సజ్జనార్ ఆగ్రహం!

- ఆటో నడుపుతూ ఫోన్‌లో సినిమా చూసిన డ్రైవర్
- మరో ఫోన్‌లో నావిగేషన్.. చెవులకు హెడ్‌ఫోన్లు
- వైరల్ వీడియోపై స్పందించిన సీపీ సజ్జనార్
- ఆటో డ్రైవర్‌ను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం
- ప్రయాణికుల భద్రతపై ఆందోళన
- ర్లక్ష్య డ్రైవింగ్‌తో ఇతరుల ప్రాణాలకూ ముప్పు

2లో


2లో

## చిన్నారిని కాపాడిన నిజమైన హీరోలు!

- హుస్సేన్‌సాగర్‌లోకి ఆరేళ్ల చిన్నారిని తోసిన కన్నతల్లి
- ప్రాణాలకు తెగించి చిన్నారిని కాపాడిన ముగ్గురు వ్యక్తులు
- ఆటో డ్రైవర్ ఫక్రుద్దీన్‌కు అభినందనలు
- ప్రైవేట్ ఉద్యోగి బాలకృష్ణ, వ్యాపారి అఫ్సర్ సాహసం
- ముగ్గురినీ సత్కరించిన సీపీ సజ్జనార్
- "నిజమైన హీరోల సాహసానికి నా సెల్యూట్" అని ప్రశంస
- కష్టాల్లో ఉన్నవారు సమాజం సాయం కోరాలని సజ్జనార్ సూచన


2లో

## రెండు లక్షల మందితో భారీ మార్చ్: మహేష్ గౌడ్

- దసరా తర్వాత రాష్ట్రంలో భారీ మార్చ్ నిర్వహణ
- రెండు లక్షల మందితో ర్యాలీ.. భారీ బహిరంగ సభకు సన్నాహాలు
- దక్షిణాదిలో రెండు రాష్ట్రాల్లో సభలకు హైకమాండ్ నిర్ణయం
- నిరసన తెలిపే హక్కును కాలరాయొద్దని బీజేపీకి హితవు
- బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేవారికి మద్దతు
- సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ తప్పిదాలు ఆధారాలతో బయటపడుతున్నాయని వ్యాఖ్య

## పాలమూరుకే నీళ్లా..
# నల్లగొండకు వద్దా?

- నీటి కేటాయింపులపై అధికారుల తీరుపై గుత్తా ఫైర్
- డిండి ప్రాజెక్టుకు నీళ్లివ్వొద్దనడం ఏమిటి?
- ఏదుల వద్ద 9 మోటార్లు ప్రారంభించాలి
- నల్లగొండకు నీళ్లివ్వొద్దని సీఎంపై ఒత్తిడి తగదు
- జిల్లాలో 7 లక్షల ఎకరాలకే సాగునీరు
- ఫ్లోరోసిస్ బాధితుల సమస్యల్నీ పట్టించుకోవాలి
- పాలమూరు, నల్లగొండ అవసరాలనూ పరిగణనలోకి తీసుకోవాలి

**నల్లగొండ:**
పాలమూరు-నల్లగొండ జిల్లాల సాగునీటి అంశంపై తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చ మొదలైంది. నీటి కేటాయింపుల విషయంలో కొందరు అధికారులు పాలకులపై ఒత్తిడి తెస్తున్నారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. పాలమూరుకే నీళ్లన్నీ కావాలని, నల్లగొండకు నీళ్లు ఇవ్వకూడదని భావించడం సరికాదని స్పష్టం చేశారు.


2లో..



## ప్రపంచస్థాయి సాంకేతికతతో తెలంగాణ జౌళి రంగానికి కొత్త దిశ: తుమ్మల

తెలంగాణ రాష్ట్రంలో చేనేత, జౌళి రంగాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానిస్తామని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. దానితో పాటు టెక్నికల్ టెక్స్ టైల్స్ రంగాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన ప్రముఖ విద్యా, పరిశ్రమ సంస్థలతో తెలంగాణ ప్రభుత్వం రెండుకీలక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుందని అన్నారు.

2లో..

# కోదాడ రోడ్ల అభివృద్ధికి రూ.52.50 కోట్లు

- కోదాడ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి నిధుల మంజూరు
- నాలుగు ప్రధాన రహదారుల విస్తరణకు పరిపాలనా అనుమతులు
- పాత జాతీయ రహదారి--9 నుంచి కొండాపురం వరకు 12.2 కి.మీ. రోడ్డుకు రూ.27 కోట్లు
- బేతవోలు--ఆచార్యులగూడెం రోడ్డుకు రూ.13.50 కోట్లు
- కిష్టాపురం రోడ్డు విస్తరణకు రూ.4.50 కోట్లు
- రామలక్ష్మీపురం రోడ్డు అభివృద్ధికి రూ.7.50 కోట్లు
- మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవతో నిధుల మంజూరు


2లో

**కోదాడ:**
సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం రూ.52.50 కోట్లు మంజూరు చేసినట్లు మంగళవారం ఆర్ అండ్ బీ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి చొరవతో నాలుగు ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధికి పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. పాత జాతీయ రహదారి- 9 నుంచి కొండాపురం వరకు 12.2 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ.27 కోట్లు, బేతవోలు నుంచి ఆచార్యులగూడెం వరకు 5.6 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.13.50 కోట్లు మంజూరయ్యాయి.

## నర్సాపూర్‌లో ఫుడ్ పాయిజన్ కలకలం



- వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో మండి బిర్యానీ తిన్న పలువురికి అస్వస్థత
- చికిత్స పొందుతూ 19 ఏళ్ల సాయిరాం మృతి
- మరో 15 మందికి తీవ్ర అస్వస్థత
- బాధితులకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స
- ఆహారం వల్లే అస్వస్థత వచ్చిందా? అనే కోణంలో సందేహాలు
- ఆహార నాణ్యత, పరిశుభ్రతపై విచారణ జరపాలని స్థానికుల డిమాండ్
- ఘటనకు కారణాలు, మృతికి గల వైద్యపరమైన కారణాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది

2లో

# ఈ నిజమైన హీరోల సాహసానికి నా సెల్యూట్: సీపీ సజ్జనార్

మొదటిపేజీ తరువాయి
ఓ చిన్నారిని కన్నతల్లే హుస్సేన్ సాగర్‌లోకి తోసి, చంపేయాలనుకుందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఆ సమయంలో ముగ్గురు వ్యక్తులు ఆ చిన్నారిని కాపాడారని చెప్పారు. వారిని సత్కరించిన నేపథ్యంలో సజ్జనార్ ఇందుకు సంబంధించిన వివరాలను ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

"కన్నతల్లే నిస్సహాయతతో హుస్సేన్‌సాగర్‌లోకి నెట్టేసి మృత్యుఒడికి చేర్చాలని చూసిన వేళ.. ఏమాత్రం ఆలోచించకుండా ప్రాణాలకు తెగించి ఆరేళ్ల చిన్నారి ప్రాణాలను కాపాడిన ఆటో డ్రైవర్ ఫక్రుద్దీన్, ప్రైవేట్ ఉద్యోగి బాలకృష్ణ, వ్యాపారి మహ్మద్ అఫ్సర్‌ను మనస్ఫూర్తిగా అభినందించి, సత్కరించాను.

ఆపదలో ఉన్న తోటి మనుషులను చూసి మొబైల్ ఫోన్లలో వీడియోలు తీస్తూ ఉండిపోయే నేటి రోజుల్లో.. ఈ ముగ్గురు పౌరులు ప్రదర్శించిన తెగువ,



సమయస్ఫూర్తి నిజమైన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం, సమాజానికే ఆదర్శం.
క్షణాల్లో స్పందించి ఒక చిన్నారికి పునర్జన్మనిచ్చిన ఈ నిజమైన హీరోల సాహసానికి నా సెల్యూట్! పిల్లల అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులు తల్లిదండ్రులకు ఎంతటి మానసిక క్షోభను కలిగించినా.. కన్నబిడ్డల ప్రాణాలు తీయడం ఎప్పటికీ పరిష్కారం కాదు. ఎంతటి కష్టమొచ్చినా అధైర్యంతో కర్కశ నిర్ణయాలు తీసుకోకండి. నైరాశ్యంలో చేతులెత్తేయకుండా సమాజ సాయం కోరండి. ఆదుకోవడానికి సమాజం ఎప్పుడూ ముందుంటుంది. లోకంలో ప్రాణం కంటే విలువైనది ఏదీ లేదు" అని తెలిపారు.

# పాలమూరుకే నీళ్లా.. నల్లగొండకు వద్దా?

మొదటిపేజీ తరువాయి
నల్లగొండలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా గుత్తా మాట్లాడుతూ.. డిండి ప్రాజెక్టుకు నీళ్లు కేటాయించొద్దని అనడం ఏమిటని ప్రశ్నించారు. ఏదుల వద్ద తొమ్మిది మోటార్లను ప్రారంభించాలని సూచించారు. నల్లగొండకు నీళ్లు ఎలా ఇస్తారని ముఖ్యమంత్రిపై అధికారులు ఒత్తిడి తీసుకురావడం సరికాదన్నారు. అధికారులు చెప్పిన మాటలు విని ముఖ్యమంత్రి లేదా ఇతర పాలకులు నిర్ణయాలు తీసుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. పాలకులు, అధికారులు పాలమూరుకే నీళ్లు రావాలని, నల్లగొండకు రావొద్దని భావించే సంకుచిత మనస్తత్వాన్ని వీడాలని హితవు పలికారు.

నల్లగొండ జిల్లాలో ఫ్లోరోసిస్ కారణంగా కాళ్లు, చేతులు పనిచేయని పరిస్థితికి చేరుకున్న బాధితులు ఉన్నారని గుత్తా గుర్తుచేశారు. వలస కూలీల గురించి మాట్లాడుతున్నవారు.. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న ఫ్లోరోసిస్ సమస్యను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం జిల్లాలో ఏడు లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీరు అందుతోందని తెలిపారు. పాలమూరులో 25 టీఎంసీల సామర్థ్యం ఉన్న రిజర్వాయర్లు ప్రారంభమైనప్పటికీ.. వాటికి నీటిని ఎక్కడి నుంచి తీసుకొస్తారనే దానిపై స్పష్టమైన ప్రణాళిక లేదని గుత్తా వ్యాఖ్యానించారు. ఏఎంఆర్పీ ద్వారా హైదరాబాద్‌లోని కోటి మందికి తాగునీరు అందించడం లేదా? అని ప్రశ్నించారు.

మరోవైపు, విద్యుత్ కొనుగోలు చేయాలన్నా ప్రస్తుతం ఎక్కడా దొరికే పరిస్థితి లేదని గుత్తా అన్నారు. రబీ సీజన్‌లో ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని సూచించారు. నీటి కేటాయింపుల విషయంలో తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను గుర్తుచేసుకోవాలని పేర్కొంటూ, కోదండరామ్ ఈ అంశంపై సమగ్ర దృష్టితో మాట్లాడాలని అన్నారు. నీటి పంపిణీ విషయంలో అన్ని ప్రాంతాల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

# నర్సాపూర్ రెస్టారెంట్‌లో ఫుడ్ పాయిజన్.. మండి బిర్యానీ తిని ఒకరు మృతి, 15 మందికి తీవ్ర అస్వస్థత

మొదటిపేజీ తరువాయి
మెదక్ జిల్లాలో ఫుడ్ పాయిజన్ కలకలం రేపింది. ఓ రెస్టారెంట్‌లో భోజనం చేసిన వారు అకస్మాత్తుగా అస్వస్థతకు గురి కావడం తీవ్ర సంచలనంగా మారింది. దీంతో వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించగా.. అందులో ఒక యువకుడు మృతి చెందడం తీవ్ర దుమారం రేపుతోంది. మరో 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కాగా.. వారికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి.. ఆహార భద్రతా ప్రమాణాలను పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

మెదక్ జిల్లా నర్సాపూర్‌లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. పట్టణంలోని వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో భోజనం చేసిన పలువురు అస్వస్థతకు గురికావడం కలకలం రేపింది. ఈ ఘటనలో సాయిరాం అనే యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వన్ ప్యాలెస్ హోటల్‌లో మండి బిర్యానీ తిన్నవారు అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది. మరోవైపు.. మరో 15 మంది తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన నెలకొంది. రెస్టారెంట్‌లో తీసుకున్న ఆహారం వల్లే బాధితులు అనారోగ్యానికి గురయ్యారా లేక ఘటనకు అసలు కారణం ఏంటి అనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి.

నర్సాపూర్–మెదక్ రహదారిలో ఉన్న వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో కొందరు భోజనం చేసిన తర్వాత అస్వస్థతకు గురైనట్లు సమాచారం. బాధితుల్లో పలువురిని కుటుంబ సభ్యులు నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు వారికి చికిత్స అందించారు. కొందరు ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ చికిత్స పొందుతున్నారు. అయితే బాధితులందరూ ఒకే రకమైన ఆహారం తీసుకున్నారా వారిలో ఎంతమందికి తీవ్రమైన లక్షణాలు కనిపించాయి అనే వివరాలపై పూర్తి అధికారిక సమాచారం వెలువడలేదు. తొలుత అందిన సమాచారం ప్రకారం సుమారు 15 మంది అస్వస్థతకు గురైనట్లు తెలుస్తోంది.

అస్వస్థతకు గురైన వారిలో సాయిరాం అనే 19 ఏళ్ల యువకుడి పరిస్థితి విషమంగా మారింది. దీంతో మెరుగైన వైద్యం కోసం అతడిని సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. రోజువారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగించే కుటుంబానికి ఈ ఘటన తీరని విషాదాన్ని మిగిల్చింది. కుటుంబానికి అండగా ఉంటాడని ఆశించిన కుమారుడు మృతి చెందడంతో అతడి కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. అయితే సాయిరాం మృతికి, రెస్టారెంట్‌లో తీసుకున్న ఆహారానికి మధ్య సంబంధం ఉందా మరణానికి వైద్యపరంగా నిర్ధారించిన కారణాలు ఏంటి అనే అంశాలపై అధికారిక నిర్ధారణ రావాల్సి ఉంది. ఈ వివరాలు మెడికల్ రిపోర్టులు, సంబంధిత అధికారుల విచారణ తర్వాత స్పష్టమయ్యే అవకాశం ఉంది.

ఈ ఘటన నేపథ్యంలో వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో ఆహార నాణ్యతపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మండి బిర్యానీ, ఇతర ఆహార పదార్థాలు తీసుకున్న తర్వాతే బాధితులు అస్వస్థతకు గురైనట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఏ ఆహార పదార్థం కారణంగా అనారోగ్యం తలెత్తిందనే విషయం ఇంకా నిర్ధారణ కావాల్సి ఉంది. ఆహారం తయారీలో ఉపయోగించిన పదార్థాల నాణ్యత, వంటగది పరిశుభ్రత, ఆహార నిల్వ విధానం, తాగునీటి నాణ్యత వంటి అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. బాధితుల వైద్య పరీక్షలతో పాటు.. ఆహార నమూనాలను సేకరించి పరీక్షిస్తే ఘటనకు గల కారణాన్ని గుర్తించేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధితులందరి వివరాలను సేకరించాలని నర్సాపూర్ పట్టణవాసులు కోరుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారి సంఖ్యపై స్పష్టత ఇవ్వడంతో పాటు, ఆహార భద్రతా ప్రమాణాలను అధికారులు పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు. నర్సాపూర్‌తో పాటు పరిసర ప్రాంతాల్లోని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లోనూ తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. వంటగదుల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ, వంట నూనెల నాణ్యత, తాగునీటి స్వచ్ఛత, ఆహార భద్రతా లైసెన్సులు వంటి అంశాలను పరిశీలించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

మరోవైపు.. సాయిరాం మృతిపై అతడి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు రెడీ అవుతున్నట్లు సమాచారం. ఫిర్యాదు అందిన తర్వాత పోలీసుల విచారణతో పాటు సంబంధిత శాఖల పరిశీలనలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. యువకుడి మృతితో నర్సాపూర్‌లో విషాదం నెలకొనగా.. ఇతర బాధితుల ఆరోగ్య పరిస్థితిపై కూడా తీవ్ర ఆందోళన కొనసాగుతోంది. ఈ ఘటనకు గల అసలు కారణాన్ని అధికారులు త్వరగా గుర్తించి, బాధ్యులుగా తేలిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.నర్సాపూర్ వన్ ప్యాలెస్ రెస్టారెంట్‌లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై మీ అభిప్రాయాన్ని కామెంట్ బాక్స్‌లో పంచుకోండి. మీరు ఆహార భద్రతా ప్రమాణాలపై ఏ మార్పులు అవసరమని భావిస్తున్నారు?

# రెండు లక్షల మందితో భారీ మార్చ్.. మహేష్ గౌడ్

మొదటిపేజీ తరువాయి
దసరా తర్వాత రాష్ట్రంలో రెండు లక్షల మందితో భారీ స్థాయిలో మార్చ్ ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అన్నారు. అదే విధంగా భారీ బహిరంగ సభ కూడా నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. దక్షిణాదికి చెందిన రెండు రాష్ట్రాలలో సభ లు నిర్వహించాలని హై కమాండ్ నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ రోజు బుధవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. మహిళా జర్నలిస్టుల ను అవమానించారని రాహుల్ గాంధీ పై చౌకబారు చిల్లర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.

రాహుల్ గాంధీ ఖర్గేకు షూస్ లేస్ కట్టారు. బీజేపీ మొలకెత్తడానికి వాజ్ పేయి,సుస్మా స్వరాజ్ కారణం వాళ్ళు లేకుంటే బీజేపీ మొలకెత్తేదా? అని ప్రశ్నించారు. ప్రజా స్వామ్యం లో నిరసన తెలిపే హక్కును కాల రాస్తాం అంటే ఎట్లా బీజేపీ మతతత్వ పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పోరాడిన వాళ్లకు మద్దతు ఇస్తాం. సీజేపీ, ఇండియా కూటమి ఎవరి వారే పోరాటం చేస్తున్నారు. ప్రజా స్వామ్యంలో భాష గౌరవం ఉండాలి. అని అన్నారు.

ఆయన మాట్లాడుతూ.."అయోధ్య మందిరానికి భూమి పూజ చేసింది రాజీవ్ గాంధీరాజకీయాలకోసం మతాల మధ్య చిచ్చు పెడుతున్నారు. రాముడికి రాజకీయాలకు ఏంటి సంబంధం. సీఈసీ జ్ఞానేశ్వర్ కుమార్ చేసిన తప్పిదాలు ఆధారాల తో సహా బయట పడుతున్నాయి. 2029 లో ఎవరు ఓడిపోబోతున్నారు అని ప్రజలు చెప్తున్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశం ప్రమాదం లో ఉంది. బీజేపీ పాలనలో సామాన్యులకు ఏమి జరగలేదు"అని అన్నారు.

అదే విధంగా రాష్ట్ర సమస్యలపై మాట్లాడుతూ "15ఏండ్ల నుండి =జ ఎన్నికలు లేవు కాబట్టి నిర్వహించాం. ఓడినా గెలిచినా కార్మికుల శ్రేయస్సు కు కట్టుబడి ఉన్నాం. పట్టభద్రుల ఎన్నికల కోసం సీరియస్ గా ప్రయత్నం చేస్తున్నాం.ఎర్రవల్లి లో 45 ఎకరాలు ఎవరి కబ్జా లో ఉన్నాయో విచారణ జరుగుతుంది. కవిత ఫ్యామిలీ గురించి ఎక్కువగా వాస్తవాలు మాట్లాతుంది. కవిత మాట్లాడే వాస్తవాలు అన్ని ప్రజలకు అర్థం అవుతుంది. ఫామ్ హౌస్ ల మీద దాడి చేయాలని మా అభిమతం కాదు.సింగరేణి గర్జనకు అర్థం లేదు కాంగ్రెస్ పార్టీనే సింగరేణి కార్మికులకు ఫలాలు ఇస్తుంది. అని అన్నారు.

# షాకింగ్ వీడియో : ఇతగాణ్ణి పట్టుకోండి! వీసీ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి
అత్యంత నిర్లక్ష్యంగా ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్‌పై హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో షేర్ చేసిన ఆయన సదరు ఆటో డ్రైవర్‌ను గుర్తించి, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. విషయం ఏమిటంటే..

ఈ వైరల్ వీడియోలో ఆటో డ్రైవర్ ఒక ఫోన్‌లో డెస్టినేషన్‌లో వెళ్లే నావిగేషన్ రూట్ ఉండగా, మరో మొబైల్‌లో దర్జాగా సినిమా చూస్తున్నాడు. అంతేకాకుండా చెవులకు హెడ్‌ఫోన్లు పెట్టుకున్నాడు. రోడ్డుమీద డ్రైవింగ్‌పై దృష్టిపెట్టాల్సిన డ్రైవర్ అలా మొబైల్ ఫోన్లలో మునిగిపోవడం తీవ్ర ఆందోళనకు దారి తీసింది. ట్రాఫిక్ నిబంధనల విషయంలో ఇప్పటికే చాలా సార్లు స్పందించిన సజ్జనార్ ఈ ఉదంతంపై మరింత సీరియస్ అయ్యారు. ఇతనిపై చర్య తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతూ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. మరోవైపు ఇది చాలా ప్రమాదకరమని నెటిజన్లు మండిపడుతున్నారు. ఇది ఆటోలో ప్రయాణిస్తున్న వారికే కాదు, మిగిలిన వాహన చోదకుల ప్రాణలమీదకి తెలుస్తుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# సీజేపీకి రాహుల్ గాంధీ మద్దతు.. ధన్యవాదాలు తెలిపిన దీప్కే

మొదటిపేజీ తరువాయి
జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టిన సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకాలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సంఘీభావం తెలిపారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని కేంద్రాన్ని విమర్శించారు. "జాతీయ జెండాను ప్రదర్శిస్తూ శాంతియుతంగా నిరసన తెలపడం నేరం కాదు. అలా చేసిన యువకులపై కేసులు పెట్టి జైలుకు పంపడం ఏంటి? రాజ్యాంగ హక్కులను కాపాడుకోవడం అందరి బాధ్యత. జంతర్‌మంతర్‌ను తిరిగి నిరసన ప్రదేశంగా సాధించుకుంటాం" అని రాహుల్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.
రాహుల్ గాంధీ పోస్ట్‌పై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే స్పందిస్తూ కాంగ్రెస్ నేతకు ధన్యవాదాలు తెలిపారు. జంతర్ మంతర్‌ను ధర్నా వేదికగా డీనోటిఫై చేస్తూ ఢిల్లీ పోలీసులు ఇటీవల ప్రకటన విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సీజేపీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ క్రమంలోనే సీజేపీ ముఖ్య నేతలు జంతర్ మంతర్ వద్దకు చేరుకుని నిరసనలకు యత్నించారు. దీంతో నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ పోలీసులు వారిని అరెస్టు చేసి జైలుకు తరలించారు.

# కోదాడ రోడ్ల అభివృద్ధికి రూ.52.50 కోట్లు



మొదటిపేజీ తరువాయి
పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి కిష్టాపురం రోడ్డు వరకు 2 కిలోమీటర్ల మేర రహదారి విస్తరణకు రూ.4.50 కోట్లు, పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి రామలక్ష్మీపురం వరకు 3.1 కిలోమీటర్ల రహదారి అభివృద్ధికి రూ.7.50 కోట్లు మంజూరు చేశారు. రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు కావడంపై స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# దేశాన్ని తప్పుదోవ పట్టించొద్దు : రాహుల్‌కు భాజపా హితవు



సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా, సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేస్తున్న సీజేపీ కార్యకర్తలకు రాహుల్ గాంధీ మద్దతుగా నిలవడాన్ని భాజపా తీవ్రంగా తప్పుపట్టింది. దేశాన్ని తప్పుదోవ పట్టించవద్దని ఆయనకు హితవు పలికింది. నిరసన తెలిపేందుకే రాజ్యాంగం హక్కు కల్పించిందని, చట్టాన్ని ఉల్లంఘించడానికి కాదని పేర్కొంది.
"దేశాన్ని తప్పుదోవ పట్టించొద్దు. నిరసన తెలిపేందుకే రాజ్యాంగం హక్కు కల్పించింది. అంతేకానీ, చట్టాన్ని ఉల్లంఘించడానికి కాదు. నిబంధనల ప్రకారమే జంతర్ మంతర్‌పై నిర్ణయం తీసుకున్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదు. దశాబ్దాల పాటు మీ పార్టీ, కుటుంబం.. ఆర్టికల్ 370కు మద్దతు తెలుపుతూ వచ్చింది. కానీ, ప్రధాని మోదీ దానిని రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. అధికారం కోసం బహిరంగ ప్రదేశాలను అల్లర్లకు కేంద్రాలుగా మార్చలేరు. దేశం ఎప్పుడూ చట్టం వైపే నిలుస్తుంది. రాజకీయ ప్రయోజనాల కోసం కాదు" అని భాజపా జాతీయ మీడియా కన్వీనర్ ఆశీష్ ఉషా అగర్వాల్ దుయ్యబట్టారు.

# ప్రపంచస్థాయి సాంకేతికతతో తెలంగాణ జౌళి రంగానికి కొత్త దిశ: తుమ్మల

మొదటిపేజీ తరువాయి
ఈ ఒప్పందాల ద్వారా తెలంగాణలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించడంతో పాటు, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయడం, పరిశ్రమలకు అవసరమైన శిక్షణను అందించడం, ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

### హడర్స్‌ఫీల్డ్ వర్సిటీతో అవగాహన ఒప్పందం

యునైటెడ్ కింగ్‌డమ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హడర్స్‌ఫీల్డ్, తెలంగాణ ప్రభుత్వ చేనేత, జౌళి శాఖ మధ్య కుదిరిన తొలి అవగాహన ఒప్పందం ద్వారా రాష్ట్రంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో పరిశోధన, అభివృద్ధికి సహకారం అందించనున్నారు. ఉమ్మడి విద్యా కార్యక్రమాల నిర్వహణకు అవకాశాలను అన్వేషించడం, విజిటింగ్ అకడమిక్ సిబ్బంది నియామకం, అధ్యాపకులు, విద్యార్థుల పరస్పర మార్పిడిని ప్రోత్సహించడం వంటివి ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం అని మంత్రి పేర్కొన్నారు. అలాగే, టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక పురోగతికి అవసరమైన సమగ్ర వ్యవస్థను అభివృద్ధి చేయడానికి ఈ భాగస్వామ్యం దోహదపడనుందని అన్నారు.

### టెక్స్‌టైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో ఒప్పందం

యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన టెక్స్‌టైల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (ంజశీజు)తో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, వాణిజ్య శాఖ పరిధిలోని చేనేత, జౌళి, హస్తకళల విభాగం రెండో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. 2026 అక్టోబర్ 14న కుదిరిన ఈ ఒప్పందం ద్వారా టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో వృత్తి విద్య, శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, పరిశ్రమల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయనున్నారని మంత్రి తెలిపారు. ప్రత్యేకంగా 3ఱ వీవింగ్, కాంపోజిట్ మెటీరియల్స్ వంటి ఆధునిక సాంకేతిక వస్త్రాల తయారీ, పరిశోధన, శిక్షణపై దృష్టి సారించనున్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి, వాటికి అనుగుణంగా శిక్షణ కార్యక్రమాలను రూపొందించడం, అంతర్జాతీయ నైపుణ్య ప్రమాణాలకు అనుగుణంగా మానవ వనరులను తీర్చిదిద్దడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశం.

### అంతర్జాతీయ ప్రమాణాలతో నైపుణ్యాభివృద్ధి

టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగంలో ప్రపంచస్థాయి నైపుణ్య ప్రమాణాలను తెలంగాణలో అమలు చేసే అవకాశాలను పరిశీలించడంతో పాటు, పరిశ్రమలు, శిక్షణ సంస్థల మధ్య సమన్వయాన్ని పెంపొందించనున్నారు. తద్వారా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ పొందిన నిపుణులను తయారు చేయడం, భారతదేశానికి అంతర్జాతీయంగా పోటీతత్వం కలిగిన టెక్స్‌టైల్ కార్మిక శక్తిని అభివృద్ధి చేయడం సాధ్యమవుతుందని మంత్రి తెలిపారు.

తెలంగాణలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, అంతర్జాతీయ విద్యా సంస్థలు, పరిశ్రమలతో భాగస్వామ్యాల ద్వారా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి కొత్త మార్గాలు ఏర్పడతాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యాలను సమర్థంగా వినియోగించుకుని రాష్ట్రంలో టెక్నికల్ టెక్స్‌టైల్స్ రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# మడికొండలో ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశం

**మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 14, (విజన్ ప్రభ);**
పాలకుర్తి: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యసమాచారం..వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సమన్వయ సమావేశం అక్టోబర్ 15న ఉదయం 11:00 గంటలకువేదిక సత్యసాయికన్వెన్షన్,మడికొండలోవరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో నిర్వహించనున్న సమన్వయ సమావేశానికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి తో పాటు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జిలు, ఉమ్మడి జిల్లా డీసీసీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, టీపీసీసీ నాయకులు, ముఖ్య నాయకులు పాల్గొననున్నారు.

## తొర్రూర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలోబతుకమ్మ వేడుకలు

**మహబూబాబాద్ జిల్లా,అక్టోబర్ 14, (విజన్ ప్రభ);**
తొర్రూరు: పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో తెలంగాణ మహిళలకు ఎంతో ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ దాన్లో భాగంగానే, వెంకటేశ్వర స్వామి ఆలయంలో లయన్స్ క్లబ్ సేవా తరుణి మహిళల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ



కార్యక్రమంలో లైన్స్ క్లబ్ మహిళలతో పాటు వికాస తరంగిణి శాఖ మహిళలు కూడా పాల్గొని కోలాటాలు వేస్తూ ఒక్కొక్క పువ్వేసి చందమామ అంటూ డీజే పాటలతో నృత్యాలు చేశారు బతుకమ్మకు నైవేద్యాన్ని సమర్పించి తర్వాత అందరూ స్వీకరించారు.బతుకమ్మ వేడుకలు అన్ని వర్గాల మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి చైర్మన్ కుందూరు గీతారెడ్డి, ప్రసూన ,విజయలక్ష్మి ఇమ్మడి గీతారాణి పోల మానస, రేణుక. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**శేరిలింగంపల్లి , అక్టోబర్ 14: (విజన్ ప్రభ) తెలంగాణ సంస్కృతి,**




షేరిలింగంపల్లి:సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగకు తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో బుధవారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సీపీ డాక్టర్ ఎం. రమేష్ పోలీసు అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. వివిధ రకాల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు, ఆటపాటలతో సందడి చేశారు. దీంతో కమిషనరేట్ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సీపీ రమేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మగౌరవానికి, మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతితో మమేకమై పూలను పూజించే ఈ పండుగ మన పూర్వీకుల నుంచి తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పడుతుందని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలను సమష్టిగా నిర్వహించడం ద్వారా తెలంగాణ వారసత్వాన్ని భావితరాలకు అందించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ అన్నపూర్ణ, క్రైమ్ డీసీపీ పుష్ప, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి, షీ టీమ్స్ డీసీపీ సృజన, హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏవో జ్యోతిర్మయితో పాటు పలువురు పోలీసు అధికారులు, కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైశాలినగర్ రైల్వే అండర్‌పాస్ ప్రారంభం - ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**



శేరిలింగంపల్లి:హఫీజ్‌పేట్ డివిజన్ వైశాలినగర్ కాలనీలో రూ.70 లక్షలతో చేపట్టిన వరద నీటి కాల్వ, సీసీ రోడ్డు పనులు పూర్తయ్యాయి.మంజీరా పైప్‌లైన్ రోడ్డు నుంచి మసీదుబండకు వెళ్లే మార్గంలోని అండర్‌పాస్‌ను పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బుధవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు రెండు వాహనాలు సులభంగా వెళ్లేలా అండర్‌పాస్‌ను అభివృద్ధి చేశామన్నారు. చుట్టుపక్కల కాలనీల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి, డీసీ సేవా ఇస్లావత్, ట్రాఫిక్ ఏసీపీ ఆదిమూర్తి, సీఐ నర్సింహారెడ్డి, ఎస్ఈ శంకర్ నాయక్, ఈఈ శిరీష, డీఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు రఘునాథ్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## తాగునీటిని పొదుపుగా వాడాలి - లేకుంటే నీటి ఎద్దడి తప్పదు



**నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**

బోధన్ :నియోజకవర్గంలోని బోధన్, సాలూర మండలాల్లో ఎల్ నినో ప్రభావంతో సరైన వర్షాలు లేక ప్రాజెక్టులు నిండలేదని, భూగర్భ జలాలు పెరగలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో మిషన్ భగీరథ, పంచాయతీ నీళ్లు, సింగిల్ ఫేజ్ మోటార్ల నీటిని వృథా చేయకుండా సమయపాలన పాటించాలని కోరారు.
సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలకు అవగాహన కల్పించాలని, సామాజిక బాధ్యతగా నీటిని పొదుపు చేయాలని, లేకుంటే రానున్న రోజుల్లో తీవ్ర నీటి ఎద్దడి తప్పదని హెచ్చరించారు.

## బోధన్ పట్టణంలోని ద్యాకం గల్లీలో కొలవైన అపరాజిత దేవి

**నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 14 (విజన్ ప్రభ )**



బోధన్ పట్టణంలోని 33 వ వార్డులోని ద్యాకం గల్లీలో అపరాజిత దేవి అమ్మవారి శరన్నావ రాత్రి ఉత్సవాలను స్థానిక వార్డు ప్రజలు ఘనంగా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు ఈ సందర్భంగా వార్డులోని యువకులు అమ్మవారి దిక్ష మాలను ధరించి భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. ఈ సందర్భంగా ద్యాకం గల్లీలోని ప్రజలందరు కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారిని రోజు భక్తి శ్రద్ధలతో పూజించి అమ్మవారి వారి ఆశీర్వాదం కొరకు ప్రత్యేకమైన పూజలు చేస్తున్నారు అమ్మ వారి మాల దారణ చేసిన యువకులు దగ్గరుండి అన్ని ఏర్పాట్లను చూస్తున్నారు.

## ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్ ప్రవేశాల గడువు పొడిగింపు

**సూర్యాపేట జిల్లా,। అక్టోబర్ 14। (విజన్ ప్రభ)**

చిలుకూరు:తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి (టాజ), ఇంటర్మీడియట్ కోర్సుల్లో ప్రవేశాల గడువును పొడిగించింది. ఈ మేరకు అర్హులైన అభ్యర్థులు నిర్దేశిత ఫీజుతో పాటు ఆలస్య రుసుము చెల్లించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది.అక్టోబర్ 13, 2026 నుంచి నవంబర్ 12, 2026 వరకు ప్రవేశ దరఖాస్తులు సమర్పించవచ్చని పేర్కొంది. ఓపెన్ స్కూల్ విధానంలో విద్యను కొనసాగించాలనుకునే వారు, వివిధ కారణాలతో గతంలో చదువు మధ్యలో నిలిపివేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించింది.
అర్హత కలిగిన అభ్యర్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని ప్రవేశ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరింది.



PROCEEDINGS OF THE DIRECTOR, TELANGANA OPEN SCHOOL SOCIETY, HYDERABAD.
(Present: Sri K. Lingaiah, M.A., B.Ed.)

Rc.No.915/B1/TOSS/2026 Dated: 12-10-2026.

Sub:- School Education – Telangana Open School Society – Academic Year 2026-27 – Admissions into SSC and Intermediate (TOSS) Courses Admission Schedule 2026-27 – **Extension of admissions with Prescribed Fee** – Reg.

Read: 1) Procs.Rc.No.915/B1/TOSS/2026 dated 29-06-2026 of the Director, TOSS, Hyderabad.
2) Procs.Rc.No.915/B1/TOSS/2026 dated 23-07-2026 of the Director, TOSS, Hyderabad.
3) Procs.Rc.No.915/B1/TOSS/2026 dated 14-08-2026 of the Director, TOSS, Hyderabad.
4) Procs.Rc.No.915/B1/TOSS/2026 dated 25-08-2026 of the Director, TOSS, Hyderabad.
5) Procs.Rc.No.915/B1/TOSS/2026 dated 15-09-2026 of the Director, TOSS, Hyderabad.
6) Procs.Rc.No.915/B1/TOSS/2026 dated 30-09-2026 of the Director, TOSS, Hyderabad.

*****

The attention of all the District Educational Officers in State is invited to the proceedings read above and informed that the date of submissions of Applications for admission into SSC & Intermediate (TOSS) Courses for the Academic Year 2026-27, through Online, **with Prescribed Fee and Late Fee is hereby announced for a period from 13-10-2026 to 12-11-2026.**

Therefore, the District Educational Officers are requested to give wide publicity in the Local News Papers, as News item.

DIRECTOR, TOSS

To
All the District Educational Officers in the State.
Copy forwarded to the Chief Executive Officer, Society for Elimination of Rural Poverty (SERP), Telangana, Hyderabad.
Copy submitted to the Director of School Education, Telangana, Hyderabad.
Copy forwarded to the Director of Adult Education, Telangana, Hyderabad.
Copy to Regional Joint Director of School Education, Hyderabad and Warangal for information and necessary action.
Copy to the District Coordinators of Open School for necessary action in the matter.

## చిలుకూరు పి హెచ్ సి కి గ్రహణం - 2024 వరదల్లో కూలిన ప్రహరీ గోడ.. పట్టించుకోని అధికారులు

**సూర్యాపేట జిల్లా అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**
చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోంది.2024 భారీ వర్షాలు, వరదలకు ప్రహరీ గోడ కూలిపోయింది. ఏళ్లు గడుస్తున్నా పునర్నిర్మించకపోవడంతో భద్రత కరువైంది. ప్రహరీ




లేకపోవడంతో ఆస్పత్రి ఆవరణలోకి వీధి కుక్కలు, పశువులుసంచరిస్తున్నాయి రాత్రివేళ వచ్చే రోగులు, సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు.రోజూ వందలాది గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, చిన్నారులు ఈ కేంద్రానికి వస్తున్నారు. లక్షలు ఖర్చు చేసి పరికరాలు ఇస్తున్నామని చెప్పే పాలకులు కనీసం ప్రహరీ గోడనుపట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.జిల్లా యంత్రాంగం స్పందించి తక్షణమే నిధులు మంజూరు చేసి, ప్రహరీ నిర్మాణం చేపట్టాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఉపాధి హామీ ఉద్యోగులకు దసరా కానుక - గ్రాట్యుటీ మంజూరు

**సూర్య పేట జిల్లా , అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**
చిలుకూరు: ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం దసరా కానుకగా గ్రాట్యుటీ సౌకర్యం కల్పించింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జీవో నంబర్ 548 ద్వారా ఉత్తర్వులు జారీ చేసింది.



ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా 3,800 మంది ఫిక్స్ టెన్యూర్ ఉద్యోగులకు (ఖీజు) లబ్ధి చేకూరనుంది. సర్వీసు కాలాన్ని బట్టి పదవీ విరమణ సమయంలో రూ.4 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు గ్రాట్యుటీ అందనుంది.ఉపాధి పనుల పర్యవేక్షణకు సాంకేతికతను వినియోగించేందుకు ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. 7,612 మంది ఫీల్డ్ అసిస్టెంట్లకు స్మార్ట్‌ఫోన్లు, 2,172 మంది టెక్నికల్ అసిస్టెంట్లకు ట్యాబ్‌లు పంపిణీ చేయనుంది. దీంతో పనుల నమోదు, పురోగతి పర్యవేక్షణ సులభతరం కానుంది.గ్రాట్యుటీ, సాంకేతిక పరికరాల నిర్ణయంపై ఉపాధి హామీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**వైద్యాధికారి రవి నాయక్..**
**మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 14 (విజన్ ప్రభ)**
మరిపెడ :మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బతుకమ్మ సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమం హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలోనిర్వహించబడింది. ఆరోగ్య కేంద్ర ప్రాంగణాన్ని రంగు రంగుల పూలతో శివలింగం ఆకారంలో బతుకమ్మను అందంగా అలంకరించారు.





ఈ సందర్భంగా డాక్టర్ గుగులోతు రవి మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిసంప్రదాయాలకు, మహిళల ఆత్మగౌరవానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని కొనియాడారు. ప్రజల ఆరోగ్య రక్షణలో నిరంతరం శ్రమించే సిబ్బంది అంతా కలిసికట్టుగా ఇలాంటి సంప్రదాయ పండుగలను జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.
ఈ వేడుకల్లో మహిళా సిబ్బంది సాంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మల చుట్టూ తిరుగుతూ చప్పట్లతో, కోలాటాలతో , లయబద్ధమైన పాటలతో సందడి చేశారు.
ఈ వేడుకల్లో పబ్లిక్ హెల్త్ నర్స్ మంగమ్మ, సూపర్‌వైజర్లు ఆచార్యులు, లక్ష్మి కుమారి,మాధవి, సీనియర్ అసిస్టెంట్ కుమార్ పాల్గొన్నారు.అలాగే పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, ఝాన్సీ,అనిత,ఉపేంద్ర లతో పాటు నర్సింగ్ ఆఫీసర్లు, ఏఎన్ఎం లు ల్యాబ్ టెక్నీషియన్లు,ఆశా వర్కర్లు, ఇతర ఆరోగ్య కేంద్రల సిబ్బంది పాల్గొన్నారు,

## ఎల్‌నినోతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి - సీపీఐ నేత అబ్దుల్ రషీద్

**మహబూబాద్ జిల్లా , అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**




మరిపెడ:ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు తగ్గి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఎం.డి. అబ్దుల్ రషీద్ కోరారు.
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో జరిగిన సీపీఐ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వర్షాభావంతో భూగర్భ జలాలు అడుగంటి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వరి, మిర్చి, పత్తి పంటలు ఎండిపోయి పెట్టుబడులు నష్టపోతున్నారని, విద్యుత్ అంతరాయాలు మరింత ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు.నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఇవ్వాలని, బ్యాంకులు పాత రుణాలకు ఒత్తిడి చేయకుండా కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తక్కువ నీటితో పండే పంటలు వేయాలని రైతులకు సూచించారు.
సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అంజి, సహాయ కార్యదర్శి వీరేందర్, వెంకన్న, వీరన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బరకత్‌గూడెం-నడిగూడెం, నడిగూడెం-మోతె డబుల్ రోడ్డు విస్తరణ చేపట్టాలి

**- బీసీ సంఘం నేత బెల్లంకొండ నవీన్ గౌడ్**



**సూర్యాపేట జిల్లా, సెప్టెంబర్ 14 (విజన్ ప్రభ):** బరకత్‌గూడెం-నడిగూడెం, నడిగూడెం-మోతె రహదారులను డబుల్ రోడ్లుగా విస్తరించాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు బెల్లంకొండ నవీన్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు.

సరైన రోడ్డు కనెక్టివిటీ లేక నడిగూడెం మండలం అభివృద్ధిలో వెనుకబడుతోందని, ఏళ్లుగా విస్తరణ చేపట్టకపోవడంతో ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రహదారులు విస్తరిస్తే రవాణాతో పాటు వ్యవసాయం, వ్యాపారం, విద్య, వైద్య సేవలకు మెరుగైన అనుసంధానం ఏర్పడుతుందన్నారు. ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కాంగ్రెస్ మండల నాయకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

అధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించిప్రతిపాదనలు, నిధుల కేటాయింపు చేపట్టి పనులు ప్రారంభించాలని కోరారు.

## గూడంబా స్థావరాలపై ఎక్సైజ్ మెరుపు దాడులు

## 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

**ఖమ్మం జిల్లా, అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**



సింగరేణి :మండలం మంగలి తండాలో అక్రమ నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు.

డీటీఎఫ్ సీఐ ఎన్. రంగస్వామి, సింగరేణి ఎక్సైజ్ సీఐ పి. లింగయ్య ఆధ్వర్యంలో బుధవారం జరిపిన తనిఖీల్లో 4 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఇద్దరిపై కేసులు నమోదు చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ సారా తయారీ, విక్రయాలపై నిరంతర నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులుహెచ్చరించారు. దాడుల్లో హెడ్ కానిస్టేబుల్ డి. ప్రకాష్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి: మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

షాద్‌నగర్ పట్టణంలోని విజయ్ నగర్ కాలనీ యోగ సెంటర్‌లో కొలువుదీరిన దుర్గామాత సన్నిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన చండీ యాగ పూజా కార్యక్రమంలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.నాయకులు వీరేశం గుప్తా. నక్కల వెంకటేష్ గౌడ్ దంపతులు అత్యంత భక్తిభావంతో ఈ చండీ యాగ మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఈ వేడుకకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్‌కు ఆలయ నిర్వాహకులు.అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి. రాష్ట్ర ప్రజలందరూ అష్టఐశ్వర్యాలతో. ఆయురారోగ్యాలతో. సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సర్పంచ్ గీత వీరేశం, మాజీ సర్పంచులు పల్లె శ్రీనివాస్ రెడ్డి, రాజారామేశ్వర్ రెడ్డి, ప్రముఖ నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, నక్కల విజయ్, శ్రీధర్ చారి తదితరులు, కాలనీవాసులు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. యాగాంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా హోమం, అన్నదానం

**భక్తుల కోసం బంపర్ లక్కీ డ్రా.. రూ.100 టోకెన్‌తో బూర్గమాన్ బైక్ గెలుచుకునే అవకాశం!**

బాబూజీనగర్ సవరాల బస్తీలో శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జై భజరంగ్‌దళ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరాహి కన్స్ట్రక్షన్స్‌కు చెందిన సాయి కృష్ణ నేతృత్వంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ తెల్లవారుజామున 4 గంటలకు హోమ కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, భక్తుల కోసం ప్రతిరోజూ సుమారు 500 నుంచి 1,000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు.ఈ క్రమంలో బుధవారం చెట్టు ఏడుకొండలు, రాధ దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందుతున్నారు.

భక్తుల కోసం బంపర్ లక్కీ డ్రా

# అంత్యక్రియలకు ఆర్థికసాయం

**బీజేపీ నాయకులు కోనేరు శశాంక్**




**నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 14 (విజన్ ప్రభ)** కోటగిరి మండల కేంద్రంలోని కోటగిరి: గ్రామానికి చెందిన తాడ్కోల్ గోపి నిజామాబాద్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల బీజేపీ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గోపి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.విషయం తెలుసుకున్న బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్ బాధిత కుటుంబ ఆర్థిక పరిస్థితిని కోనేరు శశాంక్‌కు వివరించగా, స్పందించిన ఆయన గోపి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5,000 ఆర్థికసాయం అందించారు.ఈ సందర్భంగా మృతుడు గోపి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఏముల నవీన్, బీజేపీ వార్డు మెంబర్ గంగారెడ్డి, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభం

**ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాసరెడ్డి**

**నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 14 (విజన్ ప్రభ)**





బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలో నిధులు 10 కోట్ల 70 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, తన చేతుల మీదుగా ప్రారంభించారు.

పాల్గొన్న మాజీ రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...

ఈ ఆరోగ్య కేంద్రం అందుబాటులోకి రావడంతో వర్ని మండల ప్రజలకు వైద్య సేవలు మరింత చేరువ కానున్నయని తెలిపారు.

స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వైద్య అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులను తగ్గించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడనుంది.

అనంతరం ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాల్లో పోచారం శ్రీనివాసరెడ్డిపాల్గొని, మహిళలు, సిబ్బందితో కలిసి పండుగ వేడుకల్లో సందడి చేశారు.

ఈ కార్యక్రమంలో వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచు పెళ్లికి ఏజిఆర్ ఫౌండేషన్ పెళ్లి కానుక

**ఎలిమినేటి జంగారెడ్డి**



**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 14 (విజన్ ప్రభ )** వలిగొండ: మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామానికి చెందిన బండారి పద్మ మారయ్యల కుమార్తె స్వాతి వివాహ మహోత్సవ వేడుకలు ఎం ఎం ఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగాయి ఈ వివాహానికి ఏజేఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డి ఆడపడుచు పెళ్లి కానుకగా 10000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## బేతవోలులో విషాదం - కూరగాయలు కొంటూ వ్యక్తి మృతి

**సూర్యాపేట జిల్లా , అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**



చిలుకూరు :మండలం బేతవోలు గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. కూరగాయలు కొంటున్న శ్రీనివాస్ (35) ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందాడు.స్థానికుల కథనం ప్రకారం కూరగాయలు కొనే సమయంలోనే అతను కిందపడిపోయాడు. ఈ దృశ్యాలు సీసీటీవీలో రికార్డయ్యాయి. గ్రామస్తులు వెంటనే సీపీఆర్ చేసి కాపాడేందుకు ప్రయత్నించి, ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అందరితో కలివిడిగా ఉండే శ్రీనివాస్ హఠాన్మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## బోధన్‌లో సంచలనం - ఫేక్ సర్టిఫికెట్లతో జూనియర్ లెక్చరర్ల ఉద్యోగాలు.. చర్యలు తీసుకోవాలి

**నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 14 (విజన్ ప్రభ):**



బోధన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన జూనియర్ లెక్చరర్‌పై విచారణ నిష్పాక్షికంగా జరగాలని టీజీవీపీ బోధన్ డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది.

నకిలీ సర్టిఫికెట్లు నిర్ధారణ అయితే కఠిన చర్యలు తీసుకోవాలని టీజీవీపీ బోధన్ డివిజన్ అధ్యక్షుడు మీసాల నాగేష్ కోరారు. నిజాయితీగా చదివిన నిరుద్యోగులకు అన్యాయం జరగకూడదని, విద్యా వ్యవస్థలో పారదర్శకత కాపాడాలని అన్నారు.

ఫేక్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన వారు ఏం చదువు చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి వారిపై విచారణ జరిపే వరకు టీజీవీపీ పోరాడుతుందని తెలిపారు.

## పండుగ సందర్బంగా కొత్త వాహనాల కొనొగులు చేసే వారు ఆర్ టి ఓ ఎజెంట్లను, దళారులను ఆశ్రయించవద్దు

**బోధన్ ఎమ్ వి ఐ అశ్వంత్ కుమార్**

**నిజామాబాద్ జిల్లా, అక్టోబర్ 14 (విజన్ ప్రభ )**



బోధన్ రవాణా శాఖ ప్రాంతీయ కార్యాలయం అయిన పరిధిలోని బోధన్, ఎడపల్లి రెంజల్, రుద్రూర్, వర్ని, కోటగిరి మండలాలకు సంభందించిన ప్రజలు దసరా పండుగ సందర్బంగా కొనుగోలు చేసే కొత్త బైక్ లు కార్లు వారు అట్టి వాహనాల కోసం ప్రాంతియ ఆర్ టి ఓ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదని వారు కొనుగోలు చేసిన వాహనాల డిలర్ల వద్దే ఇట్టి వాహనాల రిజిస్ట్రేషన్ అవుతుందని మరియు ఇట్టి విషయంలో ఆర్ టి ఓ ఎజెంట్లను దళారులను నమ్మి సంప్రదించవద్దని కోరారు కేంద్ర ప్రభుత్వం తీసుకోవచ్చిన సారథి వాహన్ ఆన్లైన్ పోర్సల్ ద్వారా రిజిస్ట్రేషన్ లు సంభందిత కంపెనీ డిలర్ల వద్దే అవుతుందని పేర్కొన్నారు కావున వాహన కొనుగోలుదారులు అట్టి డిలర్ల ద్వారానే వారి వాహనాల రిజిస్ట్రేషన్ లు చేసుకోవాలని పేర్కొన్నారు ఒకవేళ వారికి ఇట్టి విషయంలో ఎటువంటి లిపండుగ సందర్బంగా కొత్త వాహనాల కొనొగులు చేసే వారు ఆర్ టి ఓ ఎజెంట్లను, దళారులను నమ్మొద్దు.

## రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేసిన కల్లూరు గ్రామ సర్పంచి రామ్ రెడ్డి

**నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 14 (విజన్ ప్రభ)**



పోతంగల్ మండల కేంద్రంలోనికల్లూరు, నిజామాబాద్ జిల్లా, బోధన్ తాలూకా పరిధిలోని పోతంగల్ మండలం కల్లూరు గ్రామంలో ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంనిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్నూరి రాంరెడ్డి, ఆధ్వర్యంలో ఈ స్మార్ట్ కార్డులను పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు జీపీ ఓ సాయిలు ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దశరథ్, గ్రామ పెద్దలు వోలె లింగప్ప, వెంకట్ రెడ్డి, రాంపురం రాజారెడ్డి, కరోబారి సాయిలు, సాయిసూర్య తదితరులు పాల్గొన్నారు.

Printing Press Address:SUNDAY PRINTING PRESSFlat No. 363 B, 1st Floor,Madhavaram Nagar Colony,Rangareddy, Telangana – 500072.Editor's Address:D. No: 1-143/1,Ananthagiri,Suryapet, Telangana – 508206.